




# కరపత్రం

SINCE 2014

శనివారం జనవరి 10, 2026 | సంపుటి : 2 | సంచిక : 96 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

### 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి9 :**
హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

మిగతాది 2లో

## పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా

- అవాస్తవాలు వైరల్ చేస్తూ చూస్తూ ఊరుకోను
- శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలి
- పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి
- పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- సంక్రాంతి అందరి పండగగా జరుపుకోవాలని పిలుపు



2లో..

**కాకినాడ,జనవరి9 :**
పపిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు.



## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

- సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు
- బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జనవరి9 :**
సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

2లో



## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

- ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్,జనవరి9 :**

2లో



2లో..

### కరోనా సమయంలో

## కష్టపడి అన్నం పెట్టారు

- 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా
- రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం
- రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి

**కాకినాడ,జనవరి9 :**
కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి – మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు.



## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం,జనవరి9 :**
పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.

2లో..



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్:**
శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఖతార్ నుంచి వచ్చిన విమానంలో 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ రూ.14కోట్లు ఉంటుందని అంచనా. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



## ఉపాధి కుట్రలపై 18నుంచి చైతన్య కార్యక్రమం

- ఇంటింటికి తిరిగి ప్రచారం చేపడతాం
- ప్రజల భూములను 99 పైసలకే ఎలా ఇస్తారు
- మంత్రి లోకేశ్ తీరుపై మండిపడ్డ సిపిఎం నేత శ్రీనివాసరావు

**విజయవాడ,జనవరి9 :**
ఉపాధిహామీపై కుట్రలను వివరిస్తూ...సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి ఇంటింటికి తిరిగి చైతన్య ప్రచారం చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రకటించారు.

2లో



## డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,జనవరి9 :**
తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.

## నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం



02

## వారాల్లో పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయండి: హైకోర్టు



**హైదరాబాద్:**
తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన నియామకాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెగ్యులర్ డీజీపీ నియామకానికి సంబంధించిన ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని యూపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నియామక ప్రక్రియపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

### చైనా మాంజా తగిలి తీవ్ర గాయాలు..

## బాలుడికి 20 కుట్లు



**మెట్‌పల్లి:**
చైనా మాంజా తగిలి బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన మెట్‌పల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని దుబ్బవాడలో శ్రీహాస్ గురువారం సాయంత్రం ఇంటిముందు ఆడుకుంటున్నాడు. ఇంతలో చైనా మాంజా వచ్చి మెడకు చుట్టుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెడ భాగంలో తీవ్రంగా కోసుకుపోవడంతో ప్రాథమిక చికిత్స అనంతరం బాలుడిని నిజామాబాద్‌కు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతున్నాడు. మెడ చుట్టు సుమారు 20 కుట్లు వేసినట్లు సమాచారం.

### మిర్యాలగూడలో రోడ్డు ప్రమాదం..

## ముగ్గురి మృతి



**మిర్యాలగూడ:**
నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రోడ్డు ప్రమాదం జరిగింది. బైపాస్‌లో మలుపు తిరుగుతుండగా లారీని డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మృతులను బిహార్‌కు చెందిన బీరూ బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18)గా గుర్తించారు. డీసీఎం శంషాబాద్ నుంచి మార్బుల్స్‌తో గుంటూరు వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

### కరోనా సమయంలో
# కష్టపడి అన్నం పెట్టారు

మొదటి పేజీ తరువాయి

రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు. కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు. ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే గుర్తించి శిక్షించే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## వారాల్లో పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయండి: హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

డీజీపీగా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త ధన్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డీజీపీ నియామక ప్రక్రియ జగలేదని.. శివధర్ రెడ్డిని నియమిస్తూ జారీ చేసిన జీఓను రద్దు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం డీజీపీ పదవీ విరమణ పొందే సమయానికి మూడు నెలల ముందే యూపీఎస్సీకి ప్యానెల్ పంపాల్సి ఉంటుందన్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఐదుగురు పేర్లతో కూడిన జాబితాను పంపిస్తూ వస్తున్నామని.. కానీ యూపీఎస్సీ క్లారిఫికేషన్ కోసం తిప్పి పంపిందని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్ 31న కూడా మరోసారి జాబితా పంపామని.. సుప్రీంకోర్టు అనుమతి తీసుకోవాలంటూ యూపీఎస్సీ ఆ జాబితాను తిప్పి పంపిందని ఏజీ కోర్టుకు తెలిపారు. ఆ జాబితాను పరిగణనలోకి తీసుకునే విధంగా యూపీఎస్సీని ఆదేశించాలని ఏజీ కోరారు.సకాలంలో డీజీపీ ప్యానెల్ లిస్ట్ పంపకపోవడం వల్లే తిప్పి పంపామని యూపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితాను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని యూపీఎస్సీని ఆదేశించింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకంపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

## డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఙఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## నటుడు నవద్వీప్‌కు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

మొదటి పేజీ తరువాయి

కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.

# ఉపాధి కుట్రలపై 18నుంచి చైతన్య కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ . ఉపాధి హామీ చట్టం విషయంలో 100 రోజులను 150 రోజులు చేసినట్లుగా ప్రత్యేకంగా చెబుతున్నారు. కానీ దీనికోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురానక్కరలేదన్నారు. పాత చట్టాన్నే 150 చేస్తే సరిపోద్ది కదా అన్నారు. వామపక్షాలు కూలీలతో కలిసి ఉపాధి హామీ చట్టం విషయంలో 200 రోజులు చేయాలని, రూ.600 కనీసం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. అయితే ఈరోజు ఆచరణలో కనీసం 50 రోజులు కూడా లేవన్నారు. కనీస వేతనాన్ని నిర్ణయిస్తే రూ.250 కూడా రావడం లేదన్నారు. దాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి మొత్తాన్నీ నాశనం చేసి చట్టాన్నే మార్చేసి పథకాన్ని ఎత్తేసే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి 31వ తేదీ వరకు ర్యాలీల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు. ప్రతీ ఇంటికి తిరిగి కరపత్రం ఇచ్చి వారికి వాస్తవాలను చెప్పి సంతకాలను సేకరించి అధికారులకు కూడా మహజర్లను ఇస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, పాత చట్టాన్ని పునరుద్ధరించకపోతే ఒక జాతీయ స్థాయి ఉద్యమాన్ని చేపట్టేందుకు వామపక్ష పార్టీలన్నీ సన్నద్ధమవుతున్నాయని ఉద్ఘాటించారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, చేతి వృత్తిదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అత్యధిక పేద ప్రజానీకం ఈ వాస్తవాలను గుర్తించి సిపిఎం చేపట్టనున్న ఇంటింటికి ప్రచారాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీ సంఘాలు, ఉపాధి సంఘాలు కలిసి గ్రామగ్రామాల్లో సమావేశాలు పెట్టి వారందరినీ చైతన్యవంతం చేయాలని కోరారు. 14వ తేదీ భోగి పండుగ రోజున ఉపాధి హామీ చట్టాన్ని నాశనం చేస్తున్న కొత్త చట్టాన్ని కూడా భోగి మంటల్లో దగ్ధం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బలవంతంపు భూసేకరణ జరుగుతుందన్నారు. ఈ భూసేకరణను సమర్ధించుకోవడానికి 99 పైసలకిచ్చేస్తాం మీకేంటి ఇబ్బంది అని లోకేశ్ చెబుతున్నారని అన్నారు. గతంలో ఓసారి లోకేష్ మాట్లాడుతూ ? ఉచితంగా ఎవ్వరికీ భూములను ఇవ్వలేదని, ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయలలో భూములిచ్చారో లెక్కలతో సహా చెప్పారని గుర్తు చేశారు. ఉచితంగా ఎవ్వరికీ భూమిని ఇవ్వడం లేదనీ, మార్కెట్ రేటుకే ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు వారు 99 పైసలుకే భూమిని ఇచ్చేస్తాం అని చెప్పడం బరితెగింపేనన్నారు. దున్నుకొని పంటలను పండించే వ్యవసాయ భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు 99 పైసలకిస్తారా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సహకరించాల్సిందిపోయి పక్కనే ఆర్సెల్ మిట్టల్ ను పెట్టారని, అటు గంగవరం పోర్టును అదానీకి ఇచ్చేశారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు లేదు వారికి మైన్సు లేవు అని అన్నారు. ఇప్పుడు కొత్తగా విశాఖపట్నం రీజనల్ డెవలప్‌మెంట్ అంటూ నీతి ఆయోగ్ కూడా ఓ పెద్ద రిపోర్టు తయారుచేసిందన్నారు. దాన్ని పట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 2500 ఎకరాలను నక్కపల్లిలో పరిశ్రమలు పెట్టడానికి ప్రయివేటు పార్టీలకు మళ్ళించండి అని ఆ రిపోర్టులో స్పష్టంగా ఉందని తెలిపారు. కార్మికులను రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దు అని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. భూములను ఇష్టానుసారం ఇస్తామని మంత్రి లోకేష్ చెబితే ? దాన్ని అడ్డగించినందుకు పార్టీ వ్యక్తి అప్పలరాజును తీసుకెళ్లి డిటైన్ చేశారని దుమ్మెత్తిపోశారు. ఈరకంగా ఎంతమందిని నిర్బంధించి ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఎంతమందిని బెదిరించి భూములను లాక్కుంటారు అని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు.

వైఎస్.జగన్ ఉన్నప్పుడు తాము ప్రతిఘటిస్తే మీకు బాగుంది.. పక్కనే వచ్చి కూర్చొని బలపరిచారు.. ధర్నాల్లో కూడా కూర్చున్నారు.. ఆ రోజు తప్పు కాదు.. ఈరోజు తప్పయిందా అని వి.శ్రీనివాసరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇష్టానుసారం బాధ్యతారాహిత్యంగా ఒక మంత్రి ఇలా అపరిపక్వంగా మాట్లాడుతూ సిపిఎం లాంటి ఒక జాతీయ పార్టీపై అపనిందలు మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరో రాసిన స్క్రిప్టును చదివేటంత తెలివితక్కువ వాళ్లం తాము కాదు అని చెప్పారు. రైతులను బాధపెట్టి వారి పొట్టగొట్టి ఎవరిని పోషిస్తారు ? అదానీ అంబానీలనా మీరు పోషించేది ? అని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు.

# పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా

మొదటి పేజీ తరువాయి

పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించనని ఘాటుగా హెచ్చరించారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలన్నారు ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరిశ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని పవన్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం కాకినాడ జిల్లా పిఠాపురంలో పర్యటిస్తున్నారు.. అయితే, స్థానిక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్.. పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం కమిషనర్ వ్యవహారశైలిని ఆయన తప్పుబట్టారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర పరిస్థితులను చూసి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలు ఇంత చెత్తగా ఉంటే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి? నేను అయితే ఇలాంటి చోట ఒక్క రోజు కూడా ఉండలేను. అసలు నేను చీపురు పట్టి రోడ్లు తుడవాలా? అంటూ అధికారులను నిలదీశారు. ఇక, పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణ విఫలమవుతున్న నేపథ్యంలో.. 'గుడ్ మార్నింగ్ పిఠాపురం' కార్యక్రమాన్ని కూడా తానే స్వయంగా నిర్వహించాలా? అని పవన్ తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పిఠాపురం అభివృద్ధి కోసం పాడా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించినా, దాని అమలు విషయంలో వేగం లేకపోతే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అవసరమైతే రాజకీయ-పరమైన అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా? అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి అడుగులు వేయొద్దా? అని అధికార పార్టీ నేతలను, యంత్రాంగాన్ని నిలదీశారు.కాలనీల్లో నడుచుకుంటూ సమస్యలు తెలుసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, పవన్ కల్యాణ్ పిఠాపురం కాలనీల్లో నడుచుకుంటూ వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ, మౌలిక వసతుల కొరతపై ప్రజలు చెప్పిన అంశాలను ఆయన నోట్ చేసుకున్నారు. అయితే, పిఠాపురం పారిశుధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

## గతేడాది మోడీ, ట్రంప్ మధ్య 8సార్లు ఫోన్ కాల్స్

### - వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కామెంట్‌పై రణ్‌దీప్ జైస్వాల్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడంతో వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ తాజాగా చేసిన కామెంట్స్ ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. గతేడాది మోదీ, ట్రంప్ 8 సార్లు మాట్లాడుకున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ శుక్రవారం తెలిపారు. ఆ కామెంట్స్ మా దృష్టికి వచ్చాయి. గతేడాది ఫిబ్రవరి 13 నుంచి భారత్, అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయి. నాటి నుంచీ ఇరు దేశాల బృందాలు పలుమార్లు చర్చలు జరిపాయి. పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందం కోసం ప్రయత్నిస్తు న్నాయి. చాలా సందర్భాల్లో ఒప్పందంపై చర్చలు తుది వరకూ వెళ్లాయి. అయితే, ఈ చర్చలపై వస్తున్న వార్తలు పూర్తిగా వాస్తవం కాదు' అని రణ్‌ధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. గతేడాది ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 8 సార్లు మాట్లాడుకున్నారని చెప్పారు. ఇరు దేశాల భాగస్వామ్యానికి సంబంధించి వివిధ అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. భారత్, అమెరికా దేశాలకు ఆమోదయోగ్యమైన వాణిజ్య ఒప్పందం కోసం తాము కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఇరు దేశాధినేతల మధ్య పరస్పర గౌరవంతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కూడా చెప్పారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌నకు కాల్ చేయకపోవడంతో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదని అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఓ పాడ్ కాస్ట్‌లో గురువారం ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'ఒప్పందం దాదాపుగా ఓ కొలిక్కి వచ్చింది. చివర్లో ప్రధాని మోదీ, ట్రంప్‌నకు కాల్ చేయాల్సి ఉంది. ఇది భారత ప్రభుత్వానికి రుచించలేదు. చివరకు ప్రధాని మోదీ కాల్ చేయలేదు' అని లుట్నిక్ కామెంట్ చేశారు.

## గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు కంపించిన భూమి

గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు భూమి కంపించడం కలకలానికి దారి తీసింది. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ఏం జరుగుతోందో అర్థంకాక జనాలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు చేశారు. రాజ్‌కోట్ జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ పలుమార్లు భూమి కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6-3.8 మధ్య నమోదైంది. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూర్ తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా టౌన్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో, పరిసరాల్లోని మూడు తాలూకాల్లో ప్రజలు భయకంపితులు అయ్యారు. ఏం జరుగుతోందో అర్థంకాక ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. భారీ కట్టడాలు ఏవీ లేని మైదాన ప్రాంతాలకు పరుగు తీశారు. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న స్కూళ్లు, కాలేజీలకు జిల్లా యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యగా సెలవు ప్రకటించింది. ఇలా వరుస పెట్టి స్వల్పస్థాయి భూప్రకంపనలు సంభవించడాన్ని స్వార్మ్ టైప్ భూకంపంగా పిలుస్తారని అధికారులు చెబుతున్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని వివరించారు. స్వార్మ్ టైప్ భూకంపాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా తెలిపారు.

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు. నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

## నూతన డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

### – సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్




**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేర్లింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ తన నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లు ను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ రమేష్ యాదవ్ కృష్ణ యాదవ్ యాదిరెడ్డి అవధిష్ నారాయణ హనుమంత రెడ్డి మల్లేష్ యాదవ్ టి వెంకటేష్ ఆంజనేయులు రేపల్లె అశోక్ జైపాల్ రెడ్డి నరసింహారెడ్డి సందీప్ పుండరీకం సన్నీ యాదవ్ వీరన్న పగిడి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొనరు.

## బహిరంగ హెచ్చరిక

**జహీరాబాద్ కరపత్రం ప్రతినిధి జనవరి 9:**
జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ విన్నపం నేటి నుండి పది రోజుల వరకు మీ చిన్న పిల్లలను హోండా లేదా బైక్ ముందు కూర్చోబెట్టడం తోసేయకండి గాలిపటాల తీగను నివారించడానికి మీరు మీ బైక్ లేదా స్కూటర్ను కూడా నెమ్మదిగా నడపాలి అలాగే మీ మెడ చుట్టూ వెచ్చని మఫ్లర్ లేదా రుమాలు కట్టుకోండి తద్వారా తాడు మీ మెడను కత్తిరించదు ఆపై సందేశాన్ని మీ బంధువులకు కూడా పంపండి.

## సిక్ సంప్రదాయా ఆచారాల ప్రకారం వడ్డేపల్లికి పగ్డీ తల్వార్ బహుకరణ...




**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని సిక్ లిగర్ సమాజానికి చెందిన బచెత్తార్ సింగ్, హరీష్ సింగ్, రాజు సింగ్, మహేందర్ సింగ్, సంజు సింగ్, కరణ్ సింగ్, హరిపాల్ సింగ్ తదితరులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సిక్ సంప్రదాయా ఆచారాల ప్రకారం పగ్డీ తల్వార్‌ను బహూకరించి వడ్డేపల్లి రాజేశ్వరరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ సిక్ లిగర్ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ ఐక్యత సాంస్కృతిక విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## మకర సంక్రాంతి సందర్భంగా బాలానగర్‌లో ముగ్గుల పోటీలు..

### – కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
ప్రతి ఏటా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు ఈ ఏడాది కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించనున్నారు.ఈ నెల 11-01-2026 ఆదివారం నాడు బాలానగర్ డివిజన్ పరిధిలోని దుర్గామాత ఆలయం ఎదురు రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పోటీలో పాల్గొనే మహిళా సోదరీమణులు ఆదివారం సాయంత్రం 4:00 గంటల వరకు తమ వెంట ముగ్గుల రంగులు తెచ్చేకోవాలని మరియు మీతో పాటు తోడుగా ఒకరిని సహాయంగా పెట్టుకోవచ్చని తెలిపారు. అలాగే ముందస్తుగా పేరు నమోదు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యతగా బాక్స్ కేటాయించబడుతుందని వెల్లడించారు.పేరు నమోదు చేసుకోవడానికి వినాయక్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా 7386585979,9603132280 నంబర్‌కు కాల్ చేసి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**– అదే తన జీవిత లక్ష్యం అన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**– వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలకు శ్రీకారం**

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారం భోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకూ, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు.

## రోడ్డు విస్తరణతో దశాబ్దాల కళ నెరవేరుతుంది...

**తెలంగాణ కరపత్రం ప్రతినిధి వికారాబాద్**
ఎన్నాళ్ళ... కెన్నాళ్ళ... ఎన్నాళ్లకు... రోడ్డు...
దశాబ్దాలుగా రోడ్డు విస్తరణ జరగకపోవడం ఎన్నో ప్రాణాలను బలి తీసుకున్న రోడ్డుకు నేడు మోక్షం లభించింది ఎంతోమంది రక్తపాతం అర్పించిన పాలకులకు కనిపించని రోడ్డు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రహదారికి మోక్షం కల్పించారు. ఇటీవల ఓ ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొని రక్త మొడడంతో చెల్లించిన ముఖ్యమంత్రి రోడ్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు...
దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు ఒక్కొక్కటిగా తీరుతున్నాయి. ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈక్రమంలోనే రవాణా సౌకర్యాలను మెరుగు పరుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి ఊరికి రోడ్డు

**రవాణా వసతులతోనే అభివృద్ధి: స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్**

రవాణా సౌకర్యాలను మెరుగు పరిస్తే గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయి. ఇందుకోసం జాతీయ రహదారులకు పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ రోడ్లను



అనుసంధానించాలని ప్రభుత్వాన్ని కోరాం. పరిగి -షాద్నగర్, పరిగి - వికారాబాద్ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నాం. నిర్మాణంలో ఉన్న గడిసింగాపూర్ ,
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పరిగి మండలం గడిసింగాపూర్ నుంచి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డిపల్లి గ్రామాల మధ్య దూరం 26కిలోమీటర్లు. ఇందులో 16కిలోమీటర్ల దూరం వరకు సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.80 కోట్లు వెచ్చిస్తున్నారు.
పరిగి నుంచి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మార్గంలో 15కి.మీ, పరిగి నుంచి వికారాబాద్ వరకు 18.2 కి.మీ దూరం ఈ రెండింటికి కలిపి రూ.240 కోట్లు కేటాయించారు. ఈ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు మరింత పెరిగేందుకు అవకాశముంది.
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పరిగి మండలం గడిసింగాపూర్ నుంచి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డిపల్లి గ్రామాల మధ్య దూరం 26కిలోమీటర్లు. ఇందులో 16కిలోమీటర్ల దూరం వరకు సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.80 కోట్లు వెచ్చిస్తున్నారు.
పరిగి నుంచి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మార్గంలో 15కి.మీ, పరిగి నుంచి వికారాబాద్ వరకు 18.2 కి.మీ దూరం ఈ రెండింటికి కలిపి రూ.240 కోట్లు కేటాయించారు. ఈ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు మరింత పెరిగేందుకు అవకాశముంది.
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పూడూరు మండలం కంకల్ -కొందర్గు మండలం లాల్పహాడ్ రోడ్డును రూ.20కోట్ల వెచ్చించి రెండు వరుసలుగా మార్చుతున్నారు. దాదాపు 80శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.
పరిగి మండలంలోని ఇబ్రాహీంపూర్ వరకు ఉన్న ఐదు కిలోమీటర్ల రోడ్డు బీటీ దెబ్బతిని అస్తవ్యస్తంగా మారింది. ఇదే మార్గంలో అనేక గిరిజన తండాలున్నాయి. రవాణా వసతి లేకపోవడంతో నిత్యం వేలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డును రూ కోట్ల అంచనా వ్యయంతో మెరుగు పరచనున్నారు.

## అవంతిలో సంక్రాంతి సంబరాలు

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,జనవరి 09:**
తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి సంబరాలు పండుగకు ముందే ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల నిర్వాహకులు కళాశాలల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం బర్కత్పురలోని అవంతి కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా ఉన్న విద్యార్థులు.. అంద మైన రంగవల్లులు, భోగి మంటలు, పొంగలి తయారు, డూడూ బసవన్నల కోలాహలంతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ మనకు ఎంతో ప్రధానమైందని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువతకు దేశ సంస్కృతిపై




అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశేష ఆచార సంస్కృతులు నెలకొన్న దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ఎంతో గర్వపడాలనిచెప్పారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేందుకు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పండగల వెనుక ఉండే రహస్యాలు తెలుసుకునేందుకు అందరూ ప్రయత్నించాలన్నారు. భవిష్యత్ తరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విదేశీయులు సైతం అనుసరిస్తున్న మన దేశ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈసందర్భంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఓయు కామర్స్ విభాగం హెడ్డి ప్రొఫెసర్ ప్యాట్రిక్స్, బ్రహ్మకుమారీస్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జయప్రద, ప్రొఫెసర్ రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సర పూర్తి అయిన శిలాఫలకానికి పుట్టిన రోజు...

- » మాజీ కార్పొరేటర్ బొప్పనవతారెడ్డి..
- » శుభోదయ కాలనీ లో శిలాపలకానికి కేక్ కట్ చేసి విన్నూత నిరసన....
- » 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత.....
- » శిలాపలకశీ పెట్టి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం...
- » పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శున్యం...
- » ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..
- » శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి...
- » ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే
- » మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.




**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీ లో ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన శిలాపలకానికి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వినూత్న నిరసన తెలియచేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత అని,శిలాపలకశీ పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం అని,పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శున్యం...అని ఎమ్మెల్యే ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..అని,శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి... అని,ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే...అని డిమాండ్ చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,చందర్ రావు, ప్రమోద్,అనంత రెడ్డి,మల్లేష్,ఎం.డి ఫయస్,శభనా,సునీత తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సంప్రదాయాలు మన మన జీవన విధానం




**– కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు**
**– సాంప్రదాయ దుస్తులతో విద్యార్థుల ఆటపాటలు**

**కరపత్రం ప్రతినిధి వికారాబాద్, జిల్లా :9,**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సంక్రాంతికి ముందే సందడి నెలకొంది. తాండూరు పట్టణం లోని కృష్ణ వేణి కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం తమ పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు విద్యార్థిని విద్యార్థులతో పలు కార్యక్రమాలు నిర్వహించింది. హరిదాసుల కథలు, పురాతన కాలంలోమాదిరి పిడకల పొయ్యిపై పరమాన్నం వండడం, పూరి గుడిసెల ప్రభల అలంకరణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం భోగి మంటలు వేసి వాటి ప్రాధాన్యాన్ని చిన్నారులకు వివరించింది. చిన్నారులంతా పట్టు పరికిణీలతో, సాంప్రదాయ వస్త్రధారణతో ఆనందంగా ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ డుడు బసవన్న సాంప్రదాయ నృత్యాలు, భోగి మంట చుట్టు చేరి ఆడి పాడారు. సాంప్రదాయంగా రెండెడ్ల బండిపై సవారీలు చిన్నారులను ఆకట్టుకున్నాయి. డూడూ బసవన్న విన్యాసాలు, భవిష్యత్తును వివరించే సోదమ్మ ఇలా ప్రతి అంశాన్ని చిన్నారులకు వివరిస్తూ వారితో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక ముందు కూడా చేస్తే చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయలపై ఓ అవగాహన ఏర్పడుతుందని చూసిన







వారు అభిప్రాయపడ్డారు. మరోవైపు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ డైరెక్టర్ సతీష్ లు మాట్లాడుతూ మా పాఠశాల లో చదువుతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 10, 2026

# హజరత్ మాస్వూక్ ఎ రబ్బానీ 470వ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



» మాషుకే రబ్బాని దర్గా ఉరుసు షరీఫ్ పోస్టర్ ను ఆవిష్కరించిన పీఠాధిపతి హసీబ్ పాషా





**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**
హజరత్ సయ్యద్ షా జలాలుద్దీన్ షాహ్ జమాలుల్ బహర్ మాస్వూక్ ఎ రబ్బానీ రహ్మతుల్లాహి అలైహ్ 470వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఈ నెల 11, 12, 13 జనవరి 2026 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు సజ్జాదా నషీన్ హజరత్ సయ్యద్ షాహ్ మొహిద్దిన్ అహ్మద్ భక్తియార్ ఖాద్రీ అల్ జిలానీ మాస్వూకి (హసీబ్ పాషా) తెలిపారు. వరంగల్ ఉర్సు జాగీర్‌లోని దర్గా షరీఫ్‌లో ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయని పేర్కొన్నారు. ఉర్సు కార్యక్రమాల్లో భాగంగా 11, 12, 13 జనవరి తేదీల్లో రాత్రి 12 గంటలకు సందల్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే జనవరి 12న బామొఖమ్మం మాస్వూకియా ఉర్సు కరీంబాద్‌లో ప్రధాన ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాదీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉర్సు ఉత్సవాలు, సందల్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని హసీబ్ పాషా కోరారు. మాస్వూక్ ఎ రబ్బానీ దర్గా ఉర్సు ఉత్సవాలు పురాతన కాలం నుంచే కొనసాగుతున్నాయని,సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా జలాలుద్దీన్ అహ్మద్ ఖాద్రీ (ఖలీద్ పాషా) ప్రధాన అతిథిగా హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీం షాహ్ ఖాద్రీ, ఫరూక్ పాషా ఖాద్రీ, జునేద్ పాషా ఖాద్రీ, కామిల్ పాషా సహబ్, మెయిన్ పాషా రిజ్వీ సహబ్ ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. 11 జనవరి రోజున మగ్రిబ్ నమాజ్ అనంతరం భోజన ఏర్పాట్లు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సందల్ రోజున కూడా అందరికీ లంగర్ భోజనం ఏర్పాటు ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సయ్యద్ మరూఫ్, సయ్యద్ అంజాద్, సయ్యద్ సుభాన్ బియాబాని, సయ్యద్ హబీబ్ పాషాతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలి

» ఐనవోలు జాతర ఏర్పాట్లను పర్యవేక్షంచి, పనుల పురోగతిని అధికారులతో సమీక్షంచిన జిల్లా కలెక్టర్
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**
ఐనవోలు జాతరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను పూర్తిచేసి జాతర విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 13 నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆలయం వద్ద చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ, పంచాయతీ రాజ్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేసిన జాతర ఏర్పాట్లు, వాటి పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు సంబంధిత శాఖలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని కలెక్టర్ దర్శించుకున్నారు. అర్చకులు శేష వస్త్రాలను అందించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మ రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎస్సై శ్రీనివాస్, ఏఈలు రవికుమార్, సురేష్ కుమార్, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ డా.కడియం కావ్య





**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**
గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జిటిఏ) ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ మేరకు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో జిటిఏ నాయకులు ఎంపీ డా.కడియం కావ్యని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో కీలకమని, వారి కృషి వల్లే విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును సాధిస్తున్నారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షమానికి అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. జిటిఏ సంఘాలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఉపాధ్యాయుల సంక్షమానికి పాటుపడుతూ ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యా రంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో జిటిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు పూస నరేంద్ర స్వామి, ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, దొనికెన శ్రీకాంత్, ఆకోజు కిరణ్, కోశాధికారి బిల్లా కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి బజ్జూరి గంగాధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి దొంతి రఘు, ఖిలా వరంగల్ మరియు వరంగల్ బాధ్యులు గుడిమల్ల వెంకటేశ్వర్లు, భారత అశోక్, పోతుగంటి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి





**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**
హనుమకొండ బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యం విషయంలో అత్యంత బాధ్యత వ్యవహరిస్తూ.. అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని వారన్నారు. సహాయం కోసం వచ్చిన ప్రతి అర్హుడికి సీఎం సహాయ నిధి ఎలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 81 మంది లబ్ధిదారులకు రూ.25,86,500 విలువైన చెక్కులను అందజేశామన్నారు. అదే విధంగా కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో వరంగల్ పశ్చిమ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ.. అభివృద్ధి ప్రధాతగా నిలిచారన్నారు. ఒక నెలకు దాదాపుగా 150 మందికి సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ / షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మ చెక్కులను తన సొంత పనిగా పెట్టుకొని ముఖ్యమంత్రి పై ఒత్తిడి తెచ్చి మరి చెక్కులను తీసుకువస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. సీఎం సహాయ నిధి పేద ప్రజల పట్ల వరం లాంటిదని, అంతేకాకుండా యుద్ధ ప్రాతిక మీద కూడా ఎల్ఓసి కాపీలను అందజేస్తూ.. ట్రీట్మెంట్ సత్వరమే అంతే విధంగా మేమున్నామంటూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షన నిలుస్తూ.. వారికి అండగా నిలుస్తూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, నాయకులు పోతుల శ్రీమన్నారాయణ, వేముల శ్రీనివాస్, అబూబకర్, సురేందర్ పాటు మామిండ్ల రాజు, మానస, ప్రసాద్, చీకటి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## – లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..8మంది దుర్మరణం

**కరపత్రం ప్రతినిధి సిమ్లా,జనవరి9:**
హిమాచల్ ప్రదేశ్ లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్టు సిర్మూర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హెయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్టు నిశ్చింత్ సింగ్ చెప్పారు. ఇలా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# ఉస్మానియా మెడికల్ కళాశాలలో హెూం -2026 సదస్సు ప్రారంభం







**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, జనవరి 9**
యువ ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు హెూమ్ -2026 సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు అన్నారు. శుక్రవారం కోటి మెడికల్ కళాశాల న్యూ అకాడమిక్ బ్లాక్ లో ఉస్మానియా ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం హెచ్ ఓ డి, హెూమ్ కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన మూడు రోజుల సదస్సు ను డాక్టర్ రాజారావు, ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకేష్ సహాయి, డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ తిమ్మారెడ్డి, డాక్టర్ జి వి ఎస్ మూర్తి, డాక్టర్ రామ్ కిషన్, డాక్టర్. ఏ కృష్ణారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పీజీ వైద్యులకు, రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో, వారి వ్యాధి నిర్ధారణ పరీక్ష లు, త్వరితగతిన తెలుసుకోవడంతో పాటు, రోగి వెంటనే కోలుకునే విధంగా మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ హెూమ్ సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. గత 24 సంవత్సరాలుగా, ఈ హెూమ్ సదస్సు విజయవంతంగా నిర్వహించుకుంటూ ఎంతోమంది యువ పీజీ వైద్యులను వైద్య చికిత్సలు అందించడంలో వారికి పలు అంశాల పైన అవగాహన కల్పించి సమాజంలో దేశానికి అవసరమయ్యే ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్దుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకే సహాయ, మాట్లాడుతూ ఈ హెూమ్ సదస్సు వచ్చే సంవత్సరం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకోబోతుశీడడం తనకు ఎంతగానో ఆనందాన్ని కలిగించిందన్నారు. అనంతరం హెూం కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసారి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి యువ పీజీ వైద్యులు 400కు పైగా ఈ హెూం సదస్సుకు హాజరవ్వడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ మూడు రోజులు సదస్సులో వైద్యులకు పలు అంశాల పై సీనియర్, రిటైర్డ్ హెచ్ ఓ డి లు, వైద్య చికిత్స అందించడంలో, సరికొత్త మెలకువలను, నేర్పిస్తారని ఆయన తెలిపారు. ఈసారి సీనియర్ వైద్యులు, గోపీనాథ్ మీనన్, జి సీతారామారావు, ఉదయ్ కుమార్, శివానంద్, నాగ మునింద్రుడు, వంటి వైద్యులు పాల్గొని తమ అనుభవాలను యువ పీజీ వైద్యులకు క్లుప్తంగా వివరిస్తారని డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ తెలిపారు, ఉదయం ప్రారంభమైన ఈ హెూం సదస్సు సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**
వరంగల్ జిల్లాలో పర్యటించిన పార్లమెంట్ సభ్యులు బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య శుక్రవారం ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎంపీ ఆర్ కృష్ణయ్యకి ఆశీర్వాద ఇచ్చే తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు శ్యామ్ ,శివ, రాజ్ కుమార్, పలువురు బీసీ నేతలు బిసి ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ వేదికగా స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో ఆధునిక ధోరణులపై జాతీయ సదస్సు

**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, జనవరి 9**



వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లోని బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో "స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో అభివృద్ధి చెందుతున్న ధోరణులు" అనే జాతీయ సదస్సును జనవరి 9 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ శాఖ, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ప్రాయోజకత్వం అందిస్తున్నాయని నిట్ పిఆర్ఓ తెలిపారు. వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆధ్వర్యంలో ఘనంగా సదస్సు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ బి. రామ రాజు అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ సౌమ్య లిప్సా రాథ్, ప్రొఫెసర్ త్యాగేశ్వర్ చంద్రన్ సదస్సు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ సదస్సును సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ శేఖర్ సి. మందే అధికారికంగా ప్రారంభించగా, సీసీఎంబీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ రాజన్ శంకరనారాయణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "నిర్మాణం, గతి, కార్యాచరణ సమన్వయం" అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహించబడుతున్న ఈ సదస్సులో ఇంటిగ్రేటివ్ స్ట్రక్చరల్ బయాలజీ, కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులు, ఔషధ అన్వేషణ, స్ట్రక్చరల్ బయోఇన్ఫర్మాటిక్స్ రంగాలలో తాజా పరిశోధన ధోరణులపై విస్తృత చర్చ జరుగుతోంది. దేశంలోని ప్రముఖ విద్యా, పరిశోధనా సంస్థలకు చెందిన ఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తలు కీనోట్, ఆహ్వానిత ఉపన్యాసాలు అందిస్తున్నారు. ఈ సదస్సు పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులకు స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో వెలుగులోకి వస్తున్న ఆధునిక ధోరణులను అవగాహన చేసుకునేందుకు విలువైన వేదికగా నిలుస్తూ, అంతర శాఖ పరిశోధనలను ప్రోత్సహించడంలో వరంగల్ నిట్ పాత్రను మరింత బలపరుస్తోంది.